**మార్చ్ 14, 2018**

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం (BR Act), 1949 (సహకార సొసైటీలకు వర్తించేది-AACS),**

**సెక్షన్ 35ఎ క్రింద నిర్దేశం (డైరెక్షన్) –**

**సన్మిత్ర సహకారి బ్యాంకు మర్యాదిత్, ముంబై, మహారాష్ట్ర**

సన్మిత్ర సహకారి బ్యాంకు మర్యాదిత్, ముంబై, మహారాష్ట్ర పై, జూన్ 14, 2016 నాటి ఆదేశం ద్వారా జూన్ 14, 2016 పని వేళలు ముగిసే సమయం నుండి మరో 6 నెలల కాలానికి నిర్దేశాలను విధించడమైనది. కాలానుసారంగా తదుపరి జారీచేయబడిన నిర్దేశాలు (డైరెక్షన్స్), చివరిగా జారీచేసిన సెప్టెంబర్ 08, 2017 నాటి నిర్దేశం ద్వారా మార్చ్ 14, 2018 వరకు, సమీక్షకు లోబడి పొడిగించడమైనది.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని సెక్షన్ 35A (సహకార సొసైటీలకు వర్తించేది) యొక్క ఉప విభాగం (1) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని, సన్మిత్ర సహకారి బ్యాంకు మర్యాదిత్, ముంబై, మహారాష్ట్ర పై, జూన్ 14, 2016 నాటి ఆదేశం ద్వారా మరియు కాలానుసారంగా తదుపరి జారీచేయబడిన నిర్దేశాలు (డైరెక్షన్స్), చివరిగా జారీచేసిన సెప్టెంబర్ 08, 2017 నాటి నిర్దేశం ద్వారా మార్చ్ 14, 2018 వరకు, సమీక్షకు లోబడి పొడిగించిన నిర్దేశాలు మరో 4 నెలల కాలానికి మార్చ్ 15, 2018 నుండి జులై 14, 2018 వరకు, మార్చ్ 09, 2018 నాటి నిర్దేశం ద్వారా సమీక్షకు లోబడి పొడిగించడమైనది.

ఎప్పటికప్పుడు మార్పులతో జారీ చేయబడిన పై నిర్దేశాల యొక్క ఇతర నిబంధనలు మరియు షరతులు మారవు.

మార్చ్ 09, 2018 న జారీ చేసిన పొడిగింపబడిన నిర్దేశం యొక్క నకలు, బ్యాంకు యొక్క ప్రాంగణంలో, ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

మార్పుతో జారీచేయబడిన పై నిర్దేశం, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితిలో మెరుగుదలగా భారతీయ రిజర్వ్ బ్యాంకు తృప్తిచెందినదని అనుకోకూడదు.

**అనిరుద్ధ డి. జాధవ్**

అసిస్టెంట్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2446**